అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 176. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.28.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## సర్కారు బడుల్లో ఏఐ వినియోగం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు అమలు చేయనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు జిల్లాల కలెక్టర్లకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం లేఖ రాశారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఏఐ ఆధారిత వినియోగం పెరుగుతున్నదని వివరించారు. దీంతో సంప్రదాయ ఉద్యోగాలు తగ్గుతున్నాయని పేర్కొన్నా రు. ఏఐ వినియోగించడం వల్ల 41శాతం ఉద్యోగా లు పోతాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రకటించిం దని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు దక్కుతాయని తెలిపా రు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యం పెంచేందుకు ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు, కోడింగ్, డిజిటల్ పరిజ్ఞానం పెంచేందుకు సమస్యలను పరిష్కరించే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో మురిగిన నిధులు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ, స్త్రీ శిశు సంక్షేమం కోసం 70,474 కోట్లు కేటాయించి ఖర్చు చేయలేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో చెప్పారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.50 వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పి, ఆ తర్వాత వ్యయం చేయకుండా వదిలేశారని విమర్శించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా గురువారం శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు తన్నీరు హరీశ్‌రావు, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి, సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు తదితరులు లేవనెత్తిన వివిధ అంశాలకు డిప్యూటీ సీఎం సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. తాను యాదృచ్ఛికంగా రాజకీయ నాయకుడిని కాలేదని ఆయనఈసందర్భంగావ్యాఖ్యానించారు. సమసమాజ స్థాపనతోనే అభివృద్ధి సాధ్యమని, అది చట్టసభల ద్వారానే సాధ్యమనే భావనతోనే రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. అంతేతప్ప వ్యక్తిగత స్వార్థం కోసం రాలేదన్నారు.

# రుణమాఫీ చేసేందుకు బీఆర్ఎస్‌కు ఐదేండ్లు పట్టింది



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామంటూ తొలిసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌కు ఆ పని చేసేందుకు ఐదేండ్లు పట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేండ్లపాటు ఆ సంగతే మరచిపోయారని విమర్శించారు. గురువారం శాసనసభలో ద్రవ్యవినియమ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు రుణమాఫీ చేసిందని తెలిపారు. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన దానికంటే తాము పది నెలల్లోనే ఎక్కువ చేశామన్నారు. ఎన్నికల సమయంలో వాళ్లు ఎగ్గొట్టిన రైతు బంధు కూడా తామే ఇచ్చామన్నారు. ఏక కాలంలో కాకుండా నాలుగు విడతల్లో రూ. 16,908 కోట్లు మాఫీ చేసిందని తెలిపారు. దీంతో రైతులపై వడ్డీ భారం పడిందన్నారు. రెండోసారి కూడా రుణమాఫీ హామీ ఇచ్చి పూర్తి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన రెండు లక్షల హామీమేరకు ఏకకాలంలో 25,35,964 మంది రైతులకు రూ. 20,615 కోట్లు మాఫీ చేశామని తెలిపారు. అయితే బీఆర్ఎస్ చేసిన అప్పుల కుప్పను తీర్చేందుకు ప్రతి నెలా రూ. 10వేల కోట్ల వడ్డీ చెల్లిస్తున్నామని వివరించారు. 'ఎన్నికల కోడ్ అడ్డంపెట్టుకుని రైతుబంధు కూడా వేయలేదు. వరి వేస్తే ఉరే అని పేద రైతులను బెదిరించారు. కానీ వారి ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి పండించి అమ్ముకున్నారు. కావేరి కంపెనీకి క్వింటా రూ. 4,500లకు అమ్ముకున్నారు' అని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చామని తెలిపారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చామంటూ బీఆర్ఎస్ గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని తెలిపారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఎలాంటి సంబంధమూ లేదని ఎద్దేవా చేశారు. తాము రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు. ఈ పదేండ్లలో బీఆర్ఎస్ అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు ఉన్నాయి. మేం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో వేల కోట్లు పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు చేశాం. కూలిపోయిన ఆ ప్రాజెక్టుకు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ తానేనంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేండ్లకే అది పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగింది'అని ఈ సందర్భంగా సీఎం వివరించారు. రాష్ట్ర అప్పులకు, మిత్తిలు చెల్లించేందుకే మళ్లీ అప్పు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు, తప్పులకు రాష్ట్రం శిక్ష అనుభవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో ఆ ప్రభుత్వం చేయలేని పనులను 10 నెలల్లోనే తాము చేస్తే ఓర్వలేక కండ్లలో నిప్పులు పోసుకుంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# వచ్చే డిసెంబర్‌లోగా 'దేవాదుల' పూర్తి



వరంగల్ :అమృత్ తెలంగాణ: వచ్చే డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశలు, పంపింగ్‌స్టేషన్లు పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం హన్మకొండ జిల్లా దేవన్నపేట పంప్‌హౌజ్‌ను సందర్శించి 'దేవాదుల' మూడో దశ మూడో ప్యాకేజీలోని ఒక్క మోటర్‌ను ఆన్‌చేశారు. ఈ మోటర్‌తో 600 క్యూసెక్కుల నీటిని ధర్మసాగర్ రిజర్వాయర్‌కు తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. ధర్మసాగర్ రిజర్వాయర్‌ను సందర్శించి మోటర్ ద్వారా వస్తున్న గోదావరి జలాలను తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. మరో 15 రోజుల్లో దేవన్నపేటలోని రెండో మోటర్‌ను కూడా ప్రారంభించి ధర్మసాగర్‌కు గోదావరి జలాలను తరలించనున్నట్టు చెప్పారు. రాజవరంలోని పంపింగ్ స్టేషన్‌ను సైతం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి పూర్తి ఆయకట్టుకు సాగునీరందిస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టుతోపాటు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయనున్నట్టు చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరందించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

**ఇందిరమ్మ ప్రభుత్వంలోనే సాగునీరు : మంత్రి పొంగులేటి**

ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టును మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వంలోనే ఇప్పుడు సాగునీరందిస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో నాటి పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా ఆగిపోయిన ప్రాజెక్టు పనులను మళ్లీ ప్రారంభించి ఆలస్యమైనా సాగునీరందించి పంటలను కాపాడే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కెఆర్ నాగరాజు, యశస్వినిరెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ఝాన్సీరెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నీటిపారుదల శాఖ సిఇ అశోక్, ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఇఇ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

**మంత్రుల రాక నేపథ్యంలో ట్రిప్పయిన మోటర్లు**

దేవన్నపేట పంప్‌హౌజ్‌లో ఆస్ట్రియా దేశానికి చెందిన 'ఆండ్రిట్జ్' కంపెనీ ఇంజనీర్ల బృందం గురువారం వేకువజామున 3.30 గంటల ప్రాంతంలోనే మోటర్‌ను రన్ చేయించి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు గోదావరి జలాలను తరలించింది. ఈ నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సాయంత్రం దేవన్నపేట పంప్‌హౌజ్‌ను సందర్శించి మోటర్‌ను స్విచాన్ చేసే కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 4.30 గంటలకు మంత్రులు హెలిప్యాడ్‌లో దిగి దేవన్నపేట పంప్‌హౌజ్‌కు చేరుకోగానే మోటర్ ట్రిప్ అయి ఆగింది. 30 నిమిషాలపాటు ఆస్ట్రియా ఇంజినీర్ల బృందం 144.50 మీటర్ల లోతున్న పంప్‌హౌజ్‌లోకి దిగి మోటర్లను మరమ్మతులు చేసి మళ్లీ ఆన్ చేయడంతో మోటర్ రన్ అయి గోదావరి జలాల తరలింపు పున:ప్రారంభమైంది. దాంతో మంత్రులు ధర్మసాగర్ రిజర్వాయర్ వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఒకాయన సాయం చేయరు.. మరొకాయన నిస్సహాయుడు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా రాష్ట్రానికి ఒకాయన సాయం చేయరు మరొకాయన నిస్సహాయుడు అని మాజీ మంత్రి కేటీఆర్ సెటైర్ వేశారు. ధర్మంతో రాజకీయాలు చేయాలే తప్ప ఆ ధర్మాన్ని రాజకీయాల్లోకి లాగొద్దని హితవు పలికారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని అడ్డంకులు దాటుకుని మెరుపు వేగంతో అభివృద్ధి చేశామని చెప్పారు. అయినా కేంద్ర ప్రభుత్వ సాయం సున్నా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి ఎంతో ఇస్తున్నాం అయితే అక్కడి నుంచి రాష్ట్రానికి వస్తున్నది మాత్రం చాలా తక్కువ అని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక సార్లు అడిగినా కేంద్రం పెడచెవిన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శాసనసభలో ద్రవ్యవినిమయ బిల్లు–2025పై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం అడగాల్సినుందనీ సూచించారు. కేంద్ర బడ్జెట్‌లో అనే పదమే లేదని విమర్శించారు. కేంద్రానికి తెలంగాణ అంటే అంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు. తల్లిని చంపి, బిడ్డను బతికించారంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాష్ట్రాలు పన్నులు చెల్లిస్తేనే కేంద్రం ఉందనీ, అందుకే మాజీ సీఎం ఎన్‌టీ రామారావు కేంద్రం మిధ్య అని అన్నారని గుర్తు చేశారు. రాష్ట్రాలు లేకుంటే కేంద్రంలేదన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు అంటూ కేంద్రం రాష్ట్రాలను బెదిరిస్తున్నదని విమర్శించారు. తాము చెప్పినట్టు వింటేనే నిధులు ఇస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రసంగంలో కనీసం నిరసన కూడా తెలపలేదన్నారు. ఒకరకంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను బ్లాక్‌మెయిల్ చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కేంద్రంతో సఖ్యత ఉండాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం ప్రారంభానికి మోడీని ఆహ్వానించామనీ, అయినా సరే చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు నిధులు ఇవ్వాలంటూ నిటిఅయోగ్ సూచించినా పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. అప్పర్ భద్ర, పోలవరం ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చిన కేంద్రం తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకో, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఒక కలం పోటుతో లోయర్ సిలేరు, ఐదు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపిందన్నారు. బయ్యారం స్టీల్ ప్యాక్టరీ నిర్మించాలంటే, ఆ ఇనుము బాగాలేదంటూ సాకులు చెబుతున్నదని విమర్శించారు. బత్తీస్‌దిల్లా ఐరన్‌ఓర్ సాయంతో (1800 కి.మీ. దూరంలో) గుజరాత్‌లో స్టీల్ ప్యాక్టరీ నడుపుతున్నారనీ, 180 కి.మీ దూరంలో ఉన్న బయ్యారంలో ఎందుకు నడపరని ప్రశ్నించారు. తెలంగాణకు తలమానికమైన ఐటీఐఆర్‌ను కేంద్రం రద్దు చేసిందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో కారిడార్ ఏర్పాటు చేసిన కేంద్రంరాష్ట్రానికి గుండు సున్న ఇచ్చిందని చెప్పారు. ఐఐఎం, ఐఐఐటీ. నవోదయ పాఠశాలలు, ఆదిలాబాద్‌లో ఉన్న సీసీఐ ప్యాక్టరీ తెరిపిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఉదరుస్కీమ్‌లో చేరి మోటార్లకు మీటర్లు బిగించాలంటూ కేంద్రం తమపై ఒత్తిడి తీసుకొచ్చినా రైతుల కోసం తలొగ్గలేదని గుర్తు చేశారు. మహకుంభమేళాకు రూ.2100 కోట్లు ఇచ్చిన కేంద్రం సమ్మక్క, సారలమ్మ జాతరకు రూ. 21 పైసలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అటు మోడీ, ఇటు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులకు ఈస్ట్‌మన్ కలర్ సినిమా చూపిస్తున్నారని ఎద్దేవా చేవారు. సత్యం, ధర్మం అంటూ ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక అబద్దాన్ని సీఎం వెయ్యి చెప్పి అదే నిజమంటూ కిందిస్థాయికి తీసుకెళ్లారని విమర్శించారు. గతంలో తాము ల్యాండ్ క్రూయిజర్ కార్లు కొని విజయవాడలో దాచి పెట్టామంటూ సీఎం ప్రచారం చేశారనీ, ఇప్పుడు ఆ కార్లను వాళ్లే ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రగతి భవన్‌లో 100 గదులున్నాయనీ, ఆర్థిక స్థితిగతులు బాగాలేవనీ, అప్పులతో రాష్ట్రం దివాళా తీసిదంటూ విపరీత దోరణితో ప్రచారం చేశారని విమర్శించారు. అప్పులతో తాము సంపదను సృష్టించామని చెప్పారు. అభివృద్ధి కోసమే అప్పులు చేశామనీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పులు చేస్తున్నదని గుర్తు చేశారు. రాష్ట్రంలో 218 టీఎంసీల నిల్వ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులను నిర్మించామని గుర్తు చేశారు. దీంతో అన్ని పంటల దిగుబడి కూడా పెరిగిందని తెలిపారు. 2019 కరోనా పరిస్థితుల్లో కొన్నింటిని ఆపి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించామని చెప్పారు. ఈ కాలంలో ఉద్యోగులకు వేతనాలు కూడా అందలేదని తెలిపారు.తమ ప్రభుత్వం దిగిపోయే ముందు రూ. 5,944 కోట్ల సర్‌ప్లస్ రెవెన్యూ ఉందని కేటీఆర్ వివరించారు.

# మైట్రో రైల్ ఘటన నిందితుడిని శిక్షించాలి



బేగంపేట :అమృత్ తెలంగాణ: ఎంఎంటీఎస్ రైల్లో యువతిపై లైంగికదాడికి యత్నించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కెన్ ఆశాలత ప్రభుత్వాన్ని కోరారు. సికింద్రాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని, తల్లిదండ్రులను గురువారం వారు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. రాత్రి సమయంలో ఖాళీగా వెళ్తున్న ఎంఎంటీఎస్ రైళ్లలో ఆకతాయిలు ఒంటరిగా ఉన్న అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తున్నారని, ఇలాంటి ఘటనలు ఆరేడు నెలలుగా జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో రైల్ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళ లకు, అమ్మాయిలకు ఇంట్లో, బయటా భద్రత కరువైందని, ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేలలో సీసీ కెమెరాలు పెట్టాలని, మహిళలను వేధింపులకు గురిచేసినప్పుడు రైలు ఆగడానికి ఒక బటన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మెట్రో రైల్ బాధితురాలి తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని బతుకుతున్నారని, అమ్మాయికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సురేంద్రగాడ్లింగ్, జ్యోతిజగతప్‌ల బెయిల్ పిటిషన్‌లు వాయిదా : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఎల్గార్ పరిషత్ కేసులో అరెస్టయిన న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, సామాజిక కార్యకర్త జ్యోతి జగ్‌తప్‌ల బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. సామాజిక కార్యకర్త మహేష్ రౌత్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేస్తూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం గురువారం వాయిదా వేసింది. మహేష్ రౌత్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే ఆయన బెయిల్‌ను సవాలు చేస్తూ ఎన్ఐఎ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఆ ఉత్తర్వులపై స్టే విధించింది. మావోయిస్టులకు సాయం అందించారని, పరారీలో ఉన్న వారితో పాటు సహ నిందులతో ఈ కేసుకు కుట్ర పన్నారని న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్‌పై ఎన్ఐఎ ఆరోపించింది. యుఎపిఎ చట్టంలోని పలు సెక్షన్లు, ఐపిసి కింద ఆయనపై కేసు నమోదైంది. ఎల్గార్ పరిషత్–మావోయిస్ట్ సంబంధాల కేసులో కూడా సురేష్ గాడ్లింగ్ ప్రమేయం ఉందని ఆరోపించింది. 2017 డిసెంబర్ 31న పూణెలో నిర్వహించిన ఎల్గార్ పరిషత్‌లో రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన కబీర్ కళా మంచ్ (కెకెఎం) గ్రూపులో జ్యోతి జగతప్ చురుకైన సభ్యురాలిగా ఉన్నారని హైకోర్టు ఆరోపించింది. 2022 ఫిబ్రవరిలో ఆమెకు బెయిల్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ జ్యోతి జగతప్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది.

# ముదురుతున్న ఎండలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఎండలు ముదిరి పోతున్నాయి. వచ్చే మూడ్రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు, మూడు డిగ్రీల మేర పెరిగే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న ప్రకటించారు. శుక్ర, శనివారాల్లో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, ఖమ్మం, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, ములుగు, పెద్దపల్లి, వనపర్తి జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల వేరకు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపారు. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేశారు. ఉక్కపోత కూడా తీవ్రమైంది.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

ఆదిలాబాద్ 41 డిగ్రీలు
నిజామాబాద్ 41 డిగ్రీలు
మహబూబ్‌నగర్ 39 డిగ్రీలు
భద్రాచలం 39 డిగ్రీలు
ఖమ్మం 38.8 డిగ్రీలు
రామగుండం 38.4 డిగ్రీలు
మెదక్ 38.3 డిగ్రీలు

# నిప్పు అంటుకొని ఇల్లు దగ్ధం.

ఆస్తి నష్టం పెద్ద మొత్తంలో జరగడంతో రోడ్డున పడ్డ కుటుంబం....

మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బాధితులను పరామర్శించి అండగా ఉంటానని హామీ



నిర్మల్ జిల్లా కుబీర్ మార్చి 27 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని కుప్టి గ్రామంలో జలధర్ కర్ శ్రీనివాస్, ఇల్లు అగ్ని ప్రమాదనికి జరగడంతో. ఆస్థి నష్టం బాగా జరిగింది ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి, దృష్టికి తీసుకోరాగా ఆ కుటుంబంకు భరోసాను ఇచ్చి ఈ విషయాన్ని మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం ఇప్పిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ అర్హులకే పథకాలు ముమ్మరంగా కొనసాగుతున్న దరఖాస్తులు ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామాలలో ఉన్న యువతి యువకులు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవకాశం కలుగుతుందని రాజీవ్ యువ వికాస్ కి దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే నిలబెట్టుకుంటాదనీ వారు అన్నారు

# కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునికి బంజారా యువసేన ఆధ్వర్యంలో ఘన సన్మానం.

నిర్మల్ జిల్లా మార్చ్ 27 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో టి ఎన్ జి ఓ భవనంలో బంజారా యువసేన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్ నీ బంజారా యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ జాదవ్ లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్ నాయక్ మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా మారుమూల ప్రాంతాల నుండి ప్రజలకు సామాజిక సేవలు అందిస్తూ వస్తున్న క్రమంలో రాజకీయంగా సేవలు అందిస్తూ ముందుకు సాగాలని కోరుతూ మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది అని అన్నారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి అంబేద్కర్ సంఘ నాయకుడు ఎర్రోళ్ల పురుషోత్తం నేటి వార్త పాత్రికేయులు ముదిరాజ్ రాజు పాల్గొనడం జరిగింది



కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షున్ని సన్మానిస్తున్న బంజారా నాయకులు

# అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

గ్రామ అభివృద్ధి పేరుతో విడిసిలు, ప్రైవేటు సంస్థలు వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు.

జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో ఇసుక ట్రాక్టర్ వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తి, విడిసి పై కేసు నమోదు.

చట్ట వ్యతిరేకంగా డబ్బులు వసూలు చేసిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గ్రామ అభివృద్ధి పేరుతో చట్ట వ్యతిరేకంగా ఎవరివద్దనైనా గ్రామ అభివృద్ధి కమిటీలు, వ్యక్తులు కానీ డబ్బులు వసూలు చేసిన వారిపై ఎక్స్టార్షన్ కేసులు నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ప్రైవేటు సంస్థలు, వీడీసీలు ఎవరైనా డబ్బులు వసూలు చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. శనివారం జైనథ్ మండలం సాంగవి గ్రామం శివారు పెన్గంగా నుండి ప్రభుత్వ పనుల నిమిత్తం ట్రాక్టరు లో ఇసుక తీసుకువెళుండగా సాంగ్వి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో చక్రి అను వ్యక్తి 300 రూపాయలు బలవంతంగా ట్రాక్టర్ డ్రైవర్ వద్ద నుండి తీసుకున్నట్లు, ట్రాక్టరు డ్రైవర్ షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల వద్ద కానీ అక్రమ వసూళ్ళకు పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఇతనిపై క్రైమ్ నెంబర్ .56/2025, U/Sec. 308(2) r/w3(5) BNS



( 384 r/w 34 IPC) తో జైనథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధన్........

## కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జై సవిధాన్ నిర్మల్ జిల్లా ఇన్చార్జి రాంభూపాల



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,నీ సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చి 27 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రం లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మరియు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు,మన నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క, ఆదేశాల మేరకు లిజై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా జై బాపు జై భీమ్ జై సంవిధన్ నిర్మల్ జిల్లా ఇంచార్జి రామ్ భూపాల్ ,లిముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి, మాజీ డీసీఎంస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటిల్, పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను అన్ని రంగాలలో ముందంజలో ఉంచాలని మన ముఖ్యమంత్రి గారు అన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు పథకం అమలు చేయడం జరిగిందని మరియు

గృహ జ్యోతి పథకం ద్వారా సుమారు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం అని ఉగాది తర్వాత వచ్చే నెల నుండి సన్నబియ్యం పంపిణీకి కూడా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇద్దరికీ జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుండ రామస్వామి

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చర్యలు.

ఇద్దరికీ చెరో 600 రూపాయల చొప్పున జరిమానా.

వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మరియు పట్టణంలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇద్దరికీ ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుండ రామస్వామి గారు ఇద్దరు నిందితులకు 600 చొప్పున జరిమానా విధించినట్లు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ తెలిపారు. తేదీ 25.03.2025 రోజున పట్టణం లోని రామ్ లీలా మైదానం నందు బండి సత్యనారాయణ , కోరుట్ల. అదేవిధంగా స్థానిక డైట్ కళాశాల మైదానంలో సల్ల రవితేజ , చించేరివాడ. అనే వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవించినందుకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని. దీనిని విచారించిన ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గారు ఈరోజు ఇద్దరు నిందితులకు చరో 600 చొప్పున జరిమానా




విధించినట్లు తెలిపారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా పెట్రోలింగ్ వ్యవస్థను అమలుపరుస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 కి సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ వల్ల మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి :: డా.జి.జానకి షర్మిల ఐపిఎస్










104 లీటర్ల మందు బాటిళ్లు సీజ్ చేసి కేసు చేయటం జరిగింది

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఇటీవల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది. రాత్రి వేళల్లో హొటళ్లలో , డాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళ వారం రోజు రాత్రి డాబా లాపై ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది. అదేవిధంగా ఈ రోజు రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో నిర్మల్ రూరల్ మండల్ గ్రామం రాణాపూర్ లో రిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర మరియు గ్రామంలోని రోడ్డుపై గల హొటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు. అడే చందు వద్ద రూపాయలు 73187 విలువగల

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్...... కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్

నిర్మల్ జిల్లా తానూర్ మార్చ్ 27 అమృత్ తెలంగాణ తానూర్ మండలం లోని వడ్గం గ్రామం లో పుండలిక్ గారు మండల అధ్యక్షులు అధ్యక్షన మరియు గోవింద్ రావు, మాజీ సర్పంచ్. వారి ఆధ్వర్యం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్యక్రమానికి . ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్, మాట్లాడుతూ రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ నాశనం చెయ్యాలి అనుకుంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ ఉన్నని రోజులు రాజ్యాంగాన్ని మార్చెటోడు ఇంకా పుట్టలేదు పుట్టబోడు అని మాట్లాడరు దేశం లో అప్పుల పలు చేసిన బీజేపీ రాష్ట్రాన్ని అప్పుల పలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడీ, మన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు కావున మన అబివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలి రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పలు చేసింది కాక రైస్ మిల్లుల పేరిట




జై భీమ్ సమిధన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కాంగ్రెస్ నాయకులు

ఎన్నో కోట్లు కేవలం మన నియోజకవర్గం లో కోట్లు రూపాయల అవినీతి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని రైతు బంధు రైతు రుణమాఫీ ఉద్యోగాలు మరియు ఫ్రీ బస్ గ్యాస్ సిలిండర్ 50 వెలకి పైగా ఉద్యోగాలు కావున ప్రతి ఒక్కరూ మన అబివృద్ధి నీ ప్రజల దృష్టికి తీసుకెళ్తూ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నినాదాన్ని ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ల రామ్ భూపాల్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ముధోల్ తాలూకా ఇంచార్జిలి జడ్పిటిసిల సంఘం మాజీ చైర్మన్ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడీ, తానుర్ మండలం ఇన్చార్జి, శంకర్ చేంద్రే,.ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, మధుపటేల్ మాజీ సర్పంచ్ అటల్ దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముజ్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేసి బయోమెట్రిక్ అటెండెన్స్, ఇన్ పేషంట్, అవుట్ పేషెంట్ వార్డులు, స్టోర్ రూమ్, రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు, ఇన్ పెషేంట్ వార్డు, ఆయుష్ క్లినిక్, డ్రగ్స్ స్టోరూం లను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు లభిస్తున్న సదుపాయాలపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని, ఆసుపత్రుల్లో సరిపడినన్ని బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అందిస్తున్న వైద్యచికిత్సలు, మందులను రోజువారీగా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, రవీందర్, తహసీల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ, రైతు భరోసా లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించుటకు ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గ్రామాలలో రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలలో లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలలో ప్రదర్శించేందుకై ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 6ఐ3 సైజులలో ఒక ఫ్లెక్సీలో దాదాపు 35 నుంచి 40 మంది రైతుల పేర్లు ప్రచురించవలసి ఉంటుందన్నారు. దాదాపు 2000 ఫ్లెక్సీలు అవసరమగునని, ఒక్కో ఫ్లెక్సీ గరిష్ట ధర 350 రూపాయలుగా నిర్ణయించామన్నారు. ఆసక్తి గలవారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, నిర్మల్ పేరు మీద పదివేల రూపాయల డీడీ ని (ఎస్బిఐ బ్యాంకు) తీసి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల ప్రాంగణంలోని మొదటి అంతస్తులో గల 27వ నంబరు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈనెల 27వ తేదీ నుంచి 29 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపు అన్ని పని వేళలలో జీఎస్టీ పత్రాలతో కలిపి సమర్పించాలని తెలిపారు. 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ దాఖలు చేసిన వారందరి సమక్షంలో టెండరు ఖరారు చేయబడునని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధన్......

## కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పాల్గొన్నారు




జై సమ్మిదాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చి 27 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రం లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మరియు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు,మన నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు లిజై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా జై సవిధాన్ నిర్మల్ జిల్లా ఇన్చార్జి రాంభూపాల్ , మాజీ డీసీఎంస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటిల్, పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను అన్ని రంగాలలో ముందంజలో ఉంచాలని మన ముఖ్యమంత్రి గారు అన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు పథకం అమలు చేయడం జరిగిందని మరియు గృహ జ్యోతి పథకం ద్వారా సుమారు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం అని ఉగాది తర్వాత వచ్చే నెల నుండి సన్నబియ్యం పంపిణీకి కూడా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి




రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మి



అతి వేగంతో బుల్లెట్ బండి నడిపి మహిళను ఢీకొని గాయపడ్డ గజేందర్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చి 27 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తురాటి గ్రామానికి చెందిన బోడికరి లక్ష్మి, 52 తన భర్త నారాయణలు బుధవారం సాయంత్రం నిర్మల్ నుండి తురాటి, వెళ్లడానికి బైంసా బస్సులో వచ్చి తురాటి ఎక్స్ రోడ్ దగ్గర దిగి భార్యాభర్తలు ఎన్ఎస్61ను నడుచుకుంటూ క్రాస్ చేస్తుండగా బైంసా వైపు నుండి కుంటాల కు చెందిన తోట గజేందర్, తన మోటార్ సైకిల్ బుల్లెట్ బండి,ని అతివేగంతో జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రోడ్డును క్రాస్ చేస్తున్న బోడేకర్ లక్ష్మి ని బలంగా ఢీకొట్టడంతో ఆమె తలకు తీవ్రంగా గాయాలు కావడంతో వెంటనే । 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం నిర్మల ఏరియా హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందడంతో గురువారం ఉదయం భర్త బోడికరి నారాయణ, పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా ఏఎస్ఐ శంకర్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు 18 కోట్ల నిధులు విడుదల చేయండి

## శాసనసభలో ఎమ్మెల్యే పవా ర్ రామరావు పటేల్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 27 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు అదనంగా 18 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ శాసనసభ లో కోరారు. గడువు మూడు నెలలు మాత్రమే ఉందని తక్షణమే జీవో విడుదల చేయలన్నారు. పనులు పూర్తయితే 4200 ఎకరాలకు సాగునీరు అందుతుందని, పిప్రి, మొల, నగర్, ధర్మోరా, బాగాపూర్, రాయపూర్ కాండ్లి, లోకేశ్వరం, నగర్ తండాల తో పాటు, పలు తండాల్లో, సాగునీరు అందుతుందన్నారు. ఎలక్ట్రికల్ పనులు మినహా అన్ని పనులు పూర్తి కావడం జరిగిందని ఇప్పటివరకు ప్రభుత్వం 40 కోట్లు ఖర్చు చేసిందని తక్షణమే ప్రభుత్వం 18కోట్లు విడుదల చేస్తే తక్కువ ఖర్చుతో రైతాంగానికి ఎక్కువ సాగునీరు అందుతుందన్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.




అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

# అదిలాబాద్ బార్ అసోసియేషన్ నాలుగోసారి ప్రెసిడెంట్ గా నాగేష్ ఎన్నిక




నాలుగోసారి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నగేష్ ను సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లా న్యాయవాద వృత్తిలో తనదైన శైలిలో అందరిని కలుపుకుంటూ ముందుకు పోతున్న నగేష్ నాలుగు సారి అధ్యక్షుడు కావడం సంతోషమని పలువురు పేర్కొన్నారు ఏమైనాప్పటికీ నాలుగో సారి న్యాయవాద వృత్తిలో అధ్యక్షులు ఉండడం నగేష్ కు ఒక వరం లాంటిదని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు ఎంద్రాల నగేష్ ఫోర్ కొట్టడం ఇక ముందు ఎవరికీ సాధ్యం కాదని వారు బార్ అసోసియేషన్ చరిత్రలో మిగిలి పోతారు అని కొందరు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు

# పక్కా డ్రైన్ నిర్మాణం చేపట్టాలి ఎంపీఓ తిరుపతి రెడ్డి కి వేడుకోలు

అమృత్ తెలంగాణ చాక్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అమీర్ వెల్డింగ్ షాప్ యజమాని సయ్యద్ ఖమర్ ఎంపీఓ తిరుపతిరెడ్డికి పక్కా డ్రైన్ నిర్మించాలని వేడుకున్నారు మూడు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఇంటి ముందర నుండి మురికి నీరు పోతుండడం ఇబ్బందికరంగా మారిందని దోమలు పారిశుద్ధ్య లోపం తో ఇంట్లో ఉన్న చిన్న పిల్లలు తరచు అనారోగ్య బారిన పడుతున్నారని పేర్కొన్నారు మూడు సంవత్సరాల నుండి ఇదే తీరు కొనసాగుతుందని ఈ సమస్యను త్వరగా పరిష్కరించి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు క్షేత్రస్థాయిలో తిరుపతిరెడ్డి పర్యటించి మురికి నీరు సమస్యను అడిగి తెలుసుకున్నారు త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ మల్టీ పర్పస్ సిబ్బంది రసూల్ పాల్గొన్నారు

# సమైక్య గ్రామాల నూతన కార్యవర్గం ఎన్నిక

జన్నారం :అమృత్ తెలంగాణ: తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉమ్మడి గ్రామాలు అయినటువంటి జన్నారం పొన్కల్ అక్కపెల్లి గూడెం గ్రామాలను ఐక్యం చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని ఆ గ్రామాల వ్యవస్థాపకులు ఎరుకల రాజుగౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మహ్మద్ అలీం తెలియజేశారు. గౌరవ అధ్యక్షులుగా గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్ అధ్యక్షులుగా తాల్లపెల్లి రాజేష్, ఇంచార్జి గా హైమద్ పాషా ఉపాధ్యక్షులు మహ్మద్ సమీర్, కట్లకుంట గంగన్న వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్, శేఖర్ సింహరాజు దుమల్ల లింగన్న ప్రధాన కార్యదర్శి బద్దపురం శివరామకృష్ణ, గట్ల చందూ మణికంఠ ప్రచార కార్యదర్శి జునూగూరి లక్ష్మణ్, హబీబ్ ,కార్యదర్శి కలీమ్, కట్లకుంట సురేష్, రాసమల్ల అశోక్, కోశాధికారి మర్రిపెల్లి అంజయ్య, అధికార ప్రతినిధి కిరణ్ సింహరాజు, మేడిషెట్టి రవికుమార్ సోషల్ మీడియా ఇన్చార్జి సాదిక్ గుండారపు రాజేష్, ముఖ్య సలహాదారులు బొయిని శేఖర్, బట్టల రాకేష్ గౌడ్, బొంతల లక్ష్మణ్, సలహాదారులుగా జిలకర పోషన్న, బుర్రగడ్డ వెంకటేష్ సాదిక్ బాబా, కార్యవర్గ సభ్యులు ఉప్పు వేణు కొండ గోపాల్ గుండా ప్రశాంత్ ముత్తంగి మహేశ్ షకీర్ నీ నియమిచినందుకు అ గ్రామ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ గత ఐదు సంవ్సరాలుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతూ యెన్నో సేవా కార్యక్రమల్లో ముందు ఉంటూ వస్తున్నా వారికి ఈయొక్క పదవులు దక్కడం అనేది వారికి అరుదైన గౌరవంగా భావిస్తున్నాము ఆని సీనియర్ ఉద్యమ నాయకులు అయినటువంటీ దుమల్ల ఎల్లయ్య మెరుగు సత్యగౌడ్ ఎరుకల రమేష్ గౌడ్ ఖాదర్ ఖాన్ లు లింగం అంజన్న నూతన కమిటి సభ్యులను అభినందించారు.

# నర్సాపూర్ (జి) : వారసంత హక్కులను దక్కించుకున్న మొయినుద్దీన్




వారసంత వేలం నిర్వహించిన దృశ్యం

నిర్మల్ జిల్లా : నర్సాపూర్ జి మార్చి 27 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో నిర్వహించే వారసంతను మొయినుద్దీన్, దక్కించుకున్నారు. గురువారం ఆ గ్రామపంచాయతీ కార్యాలయంలో వారసంత వేలంపాటను నిర్వహించారు. ఈ సందర్భంగా మొయినుద్దీన్ రూ.232.278 లక్షలకు పాట పాడి వారసంత హక్కులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కైలాస రాథోడ్, సట్ల శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యబీమా లేదు

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయ్ మెంట్ ఫర్ డిజేబుల్డ్ పీపుల్ (ఎన్‌సీపీ ఈడీపీ) ఈ సర్వేను నిర్వహించింది. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వైకల్యంతో ఉన్న వేల మంది నుంచి ఈ సర్వేలో భాగంగా అభిప్రాయాలు సేకరించారు. వైకల్యం ఉన్న వ్యక్తులు వ్యవస్థాగత అడ్డంకులు, ఆరోగ్య బీమాకు అందక పోవటం, ప్రాతినిధ్యంలో లోతైన అసమానతలు ఎదుర్కొంటున్నట్టు ఈ సర్వేలో చెప్పారు.

మహిళలపై లింగ వివక్ష

వికలాంగులు ఆరోగ్య ప్రయోజనాలను సార్వత్రికంగా పొందేలా తక్షణ శ్రద్ధ, విధాన మార్పులకు సర్వే పిలుపునిచ్చింది. ఆదాయం, వయో పరిమితులు లేకుండా వికలాంగులందరినీ పీఎం- జేఏవై కింద చేర్చాలని సూచించింది. మహిళ లపై లింగ వివక్షను సర్వే గుర్తించింది. చాలా మంది ఆరోగ్య బీమా కవరేజ్ బయట ఉన్నారని కనుగొన్నది. అటు ప్రయివేటు బీమాను కానీ, ఇటు ప్రభుత్వ బీమాను కానీ కలిగి లేమని 80.5 శాతం మంది తెలిపారు. వికలాంగుల్లో గణనీయమైన భాగంగా, ముఖ్యంగా తలసేమియా, లోకోమోటర్ వైకల్యాలున్న వారు ఆరోగ్య బీమా నుంచి మినహాయించబడటం లేదా దానిని భరించలేకపోతున్నారని డేటా చూపిస్తున్నది.

ఆరోగ్య బీమా పాలసీకి దరఖాస్తు చేసుకోని

71 శాతం మంది

ఏబీ-పీఎంజేఏవై పథకం గురించి మోడీ సర్కారు చాలా గొప్పలు చెప్పుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద పథకంగా దీనిని ప్రచారం చేసుకున్నది. సర్వేలో 58.8 శాతం మంది మాత్రమే ఈ పథకం గురించి తెలుసని చెప్పారు. ఇక 41.2 శాతం మంది వికలాంగులు దాని గురించి తెలియదన్నారు. 71 శాతం మంది ఎలాంటి ఆరోగ్య బీమా పాలసీల కోసం దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. "ఆరోగ్య బీమా వైకల్యం ఉన్నవారికి ఒక ప్రత్యేక హక్కు కాదు. ఇది మనుగడకు అవసరం" అని ఎన్‌సీపీఈడీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్మాన్ అలీ అన్నారు. ఇక 28.4 శాతం మంది మాత్రమే ఆరోగ్య బీమా కోసం దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. వీరిలో 46.8 శాతం మంది మాత్రమే ఆరోగ్య బీమా పాలసీని పొందగలిగారు. 53.2 శాతం మంది తమ దరఖాస్తులు తిరస్కరణ గురైనందును ఇన్సూరెన్స్ పాలసీని పొందలేక పోయినట్టు చెప్పారు.

బీమా కవరేజ్ ఉన్నవారిలో 53 శాతం కంటే ఎక్కువ మంది పీఎంజేఏవై పథకాన్ని ఎంచుకున్నారు. తర్వాత ప్రయివేటు పథకాలు (27 శాతం), ప్రభుత్వ




పథకాలు (9 శాతం) ఉన్నాయి. ఈసర్వేలో బీమా చేయించుకున్న మహిళలు ప్రధానంగా తలసేమియా వర్గం (46.6 శాఅతం) వారు ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో లోకోమోటర్ వైకల్యాలు (16.4 శాతం), సికిల్‌సెల్ వ్యాధి (14.5 శాతం) ఉన్నారు. హిమో ఫిలియా, మరుగుజ్జుత్వం, బహుళ వైకల్యాలు, ప్రసంగం మరియు భాషా వైకల్యం ఉన్న పీడబ్ల్యూడీ మహిళలకు తక్కువ బీమా కవరేజ్ లభించింది.

ఆరోగ్య బీమా పాలసీకి అర్హత సాధించినప్పటికీ.. పీడబ్ల్యూడీ యాక్సెసిబిలిటీ అడ్డంకులను ఎదుర్కొంటున్నారని సర్వే తెలిపింది. తలసేమియా, లోకోమోటర్ వైకల్యాలతో బాధపడుతున్నవారిలో తిరస్కరణ రేట్లు ఎక్కువగా ఉన్నాయి. దరఖాస్తులు తిరస్కరించబడిన 53.2 శాతం మందిలో, దాదాపు 60 శాతం మందికి తిరస్కరణకు గల కారణాల గురించి తెలియజేయబడలేదు.

'వికలాంగులందరినీ ఆయుష్మాన్ కింద చేర్చాలి'

ఎన్‌సీపీఈడీపీ నేతృత్వంలోని వికలాంగులకు ప్రాతినిధ్యం వహించే సంస్థల కూటమి అయిన జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ (ఎన్‌డీఎన్).. ఎలాంటి ఆదాయ లేదా వయసు ప్రమాణాలు లేకుండా వికలాంగులను ఆయుష్మాన్ భారత్ కింద చేర్చాలని నిరంతరం వాదించిందని అలీ అన్నారు. అధిక ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, ద్రోవ్యోల్బణం, అందుబాటులో లేని బీమా సేవలు వికలాంగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నందున, బేషరతుగా కవరేజీని విస్తరించాలని ఈ బృందం కేంద్రాన్ని కోరింది.

# విద్యపై ఖర్చు అంతంత మాత్రమే

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: భూటాన్, మాల్దీవులు వంటి ఇతర సార్క్ దేశాలలో కంటే భారత్‌లో విద్యపై చేస్తున్న ఖర్చు తక్కువగా ఉంటోందని పార్లమెంటరీ కమిటీ అభిప్రాయపడింది. 2020వ సంవత్సరపు జాతీయ విద్యా విధానం సిఫార్సు చేసిన విధంగా జీడీపీలో విద్యకు ఆరు శాతం నిధులు కేటాయించాలని సిఫార్సు చేసింది. విద్య, మహిళలు, చిన్నారులు, యువత, క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బుధవారం తన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. ఈ కమిటీకి రాజ్యసభకు చెందిన కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ సింగ్ నేతృత్వం వహించారు. 2021-22లో కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి విద్యకు జీడీపీలో కేవలం 4.12 శాతం మాత్రమే ఖర్చు చేశాయని కమిటీ ఎత్తిచూపింది. దీనిని గణనీయంగా పెంచి కనీసం ఆరు శాతానికి చేర్చాలని సూచించింది.

2022లో భూటాన్ తన జీడీపీలో విద్యపై 7.47 శాతం, మాల్దీవులు 4.67 శాతం ఖర్చు చేశాయని కమిటీ గుర్తు చేసింది. ఆ సంవత్సరం మన దేశం కేవలం 4.12 శాతమే ఖర్చు చేసిందని తెలిపింది. వ్యయాన్ని పెంచే విషయంలో విద్యా శాఖ చిత్తశుద్ధితో ప్రయత్నించాలని కోరింది. 'ఆర్థిక శాఖ నుండి అదనపు




నిధులు రాబట్టాలి. జీడీపీలో విద్య కోసం ఆరు శాతం ఖర్చు చేస్తే పాఠశాల నుండి ఉన్నత స్థాయి వరకూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టవంతం చేయయవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించవచ్చు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ విద్యను అందుబాటులోకి తేవచ్చు' అని వివరించింది.

గత కొన్ని సంవత్సరాలుగా విద్యపై చేస్తున్న ఖర్చులో నిలకడ లోపించిందని కమిటీ గుర్తించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి జీడీపీలో విద్యపై 2014-15లో 4.07 శాతం, 2015-16లో 4.2 శాతం, 2016-17లో 4.24 శాతం ఖర్చు చేశాయి. అయితే ఆ తర్వాతి సంవత్సరాలలో ఖర్చు తగ్గుతూ వచ్చింది. 2017-18లో 3.87 శాతం, 2018-19లో 3.9 శాతం, 2019-20లో 4.04 శాతం మాత్రమే ఖర్చు చేశారు. 2020-21లో జీడీపీలో విద్యపై చేసిన వ్యయం 4.36 శాతానికి పెరిగినప్పటికీ 2021-22లో 4.12 శాతానికి తగ్గిపోయింది. కాగా గత సంవత్సరం డిసెంబర్ నాటికి దేశంలోని 10 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లు లేకుండానే నడుస్తున్నాయని కమిటీ గుర్తించింది. విశ్వవిద్యాలయాలు సరిగా పనిచేయాలంటే రెగ్యులర్, పూర్తి స్థాయి వీసీలను నియమించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ ఫ్యాకల్టీ, నాన్-ఫ్యాకల్టీ సభ్యుల నియామకంలో వీసీలు కీలక పాత్ర పోషిస్తారని గుర్తు చేసింది. అభివృద్ధి ప్రణాళికలను కూడా వారే పర్యవేక్షిస్తారని కమిటీ తెలిపింది.

# సురేంద్రగాడ్లింగ్, జ్యోతిజగతప్‌ల బెయిల్ పిటిషన్‌లు వాయిదా : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఎల్గార్ పరిషత్ కేసులో అరెస్టయిన న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్, సామాజిక కార్యకర్త జ్యోతి జగ్‌తప్‌ల బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. సామాజిక కార్యకర్త మహేష్ రౌత్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేస్తూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం గురువారం వాయిదా వేసింది. మహేష్ రౌత్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే ఆయన బెయిల్‌ను సవాలు చేస్తూ ఎన్ఐఎ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఆ ఉత్తర్వులపై స్టే విధించింది. మావోయిస్టులకు సాయం అందించారని, పరారీలో ఉన్న వారితో పాటు సహ నిందులతో ఈ కేసుకు కుట్ర పన్నారని న్యాయవాది సురేంద్ర గాడ్లింగ్‌పై ఎన్ఐఎ ఆరోపించింది. యుఎపిఎ చట్టంలోని పలు సెక్షన్లు, ఐపిసి కింద ఆయనపై కేసు నమోదైంది. ఎల్గార్ పరిషత్-మావోయిస్ట్ సంబంధాల కేసులో కూడా సురేష్ గాడ్లింగ్ ప్రమేయం ఉందని ఆరోపించింది. 2017 డిసెంబర్ 31న పూణెలో నిర్వహించిన ఎల్గార్ పరిషత్‌లో



రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన కబీర్ కళా మంచ్ (కెకెఎం) గ్రూపులో జ్యోతి జగతప్ చురుకైన సభ్యురాలిగా ఉన్నారని హైకోర్టు ఆరోపించింది.

# అది మా విధానం కాదు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'కక్ష పూరిత రాజకీయాలు మా విధానం కాదు..మేం అలా చేస్తే.. కేటీఆర్ ఇప్పటికే చంచల్‌గూడ జైల్లో ఉండేవారు.. అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే రూ.500 జరిమానా విధిస్తారు. కానీ, డ్రోన్ ఎగరవేశారని ఒక ఎంపీ మీద కేసు పెట్టి చర్లపల్లి జైలులో వేశారు. నా బిడ్డ పెండ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లాను. కేసీఆర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్ నేతల మాదిరిగా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపే వ్యక్తిని కాదు నేను" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?.. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉ




ండే డిటెన్షన్ సెల్‌లో పార్లమెంట్ సభ్యుడినైన నన్ను వేశారు. నేను పడుకోకుండా రాత్రిళ్లు లైట్లు వేశారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా. నా బిడ్డ లగపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. అయినా నేను కేసీఆర్ కుటుంబంపై ఏనాడూ.. ఎలాంటి రాజకీయ కక్ష చర్యలకు పాల్పడలేదు. వారిని జైలుకు పంపుతానన్న హామీని కూడా నెరవేర్చలేదు.

# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్లై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పీరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప-2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తాననని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

# 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్టలలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ - నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్టలకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు




# మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com